ప్రభాత సమాచారం
https: epaper.prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ శుక్రవారం | 1 ఆగస్టు 2025 | ■ 10 పేజీలు

5



## నేరాలను నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

■ జిల్లాలో 30 పోలీసు యాక్టు అమలు ■ కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్

8



# వడ్డీ వ్యాపారుల అత్యాశ..

# కేటుగాళ్ల దురాశ..!

■ నాలుగు కోట్లతో ఫరారైనా సబ్బులోడు..! ■ ఏడు కోట్లతో ఫరారైనా ఐరన్ అండ్ హార్డ్‌వేర్ వ్యాపారి
■ వడ్డీలకు డబ్బులు తీసుకొని తిరిగి ఫరారవుతున్న కేటుగాళ్లు ■ అత్యాశకు పోయి నిండా మునుగుతున్న వైనం..
■ లక్షెట్టిపేటలో మోసగాళ్ల మాయాజాలం ■ జోరుగా సాగుతున్న అక్రమ వడ్డీ దందా ■ లక్షెట్టిపేట ప్రాంతంలో ఐదు వందలకు పైగా వడ్డీ వ్యాపారులు ■ ఏటా కోట్లలో వడ్డీ వ్యాపారం ■ పట్టించుకోని ఆదాయపు పన్ను శాఖ

బతుక నేర్చిన కేటుగాళ్ళు.. ఇతరుల బతుకులను ఛిద్రం చేస్తున్నారు. అత్యాశ పరులైన వడ్డీ వ్యాపారుల నడ్డి విరిచి పారిపోతున్నారు. వ్యాపార రంగంలో అభివృద్ధి చెందుతున్న లక్షెట్టిపేట వ్యాపారం పేరుతో దుకాణం తెరిచి వడ్డీ వ్యాపారుల దగ్గర కొట్లాది రూపాయలు వడ్డీకి తీసుకొని వారికి ఫరారౌతున్నారు. ఇక్కడ ప్రతి సంవత్సరం ఈ సంఘటనలు జరుగడం పరిపాటైపోయింది. వడ్డీ వ్యాపారులు కూడ అత్యాశకు పోయి అధిక వడ్డీ వస్తుందని నమ్మి కేటుగాళ్ళకు కోట్లలో అప్పులు ఇస్తున్నారు. అక్రమ వడ్డీ వ్యాపారం చేస్తున్న వడ్డీ వ్యాపారులు అక్రమంగా సంపాదిస్తున్న డబ్బును బ్యాంకుల్లో పెట్టుకొంటే ఇబ్బందులు వస్తాయని భావించి అక్రమంగా వడ్డీలకు తింపుతున్నారు. లక్షెట్టిపేట ప్రాంతంలో 500మందికి పైగా వ్యాపారాలు వడ్డీ వ్యాపారం చేస్తున్నారు. ఏటా కోట్లలో వ్యాపారం సాగుతుంది. అక్రమ వడ్డీ వ్యాపారుల పట్ల పోలీసులు చూసీ చూడనట్లు వ్యవహారిస్తుండగా ఆదాయపు పన్ను శాఖ నిమ్మకునీరేతినట్లు వ్యవ హరిస్తుంది. దీంతో బాహటంగా వడ్డీ వ్యాపారం మూడు లక్షలు ఆరుకోట్లుగా వర్ధిల్లుతుంది.

-ప్రభాత సమాచారం ప్రత్యేక ప్రతినిధి



2

## వన మహోత్సవం లక్ష్యాలను సాధించాలి

■ ప్రతీ విద్యార్థి మొక్కలు నాటి సంరక్షించాలి..
■ ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది అంబాటులో ఉండాలి
■ అమృత్ -2 పనులను వేగవంతం చేయాలి
■ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

భవిష్యత్తు తరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహకోత్సవం కార్యక్రమంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తిగా సాధించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామంలో వన మహొత్సవంలో భాగంగా జిల్లా గ్రామీణా భివృద్ధి అధికారి కిషన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్‌లతో కలిసి ఆయన మొక్కలు నాటారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఉద్యోగులకు షోకాజ్ నోటీస్

5

■ విద్యార్థుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే చర్యలు..
■ ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా
■ బోథ్ బాలుర ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ



## అర్హు లందరికీ రేషన్ కార్డులు

4లో

■ కుమ్రంభీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ■ రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ..
■ జైనూర్‌లో లబ్ధిదారులకు కొత్త రేషన్‌కార్డులు పంపిణీ

### లబ్దిదారులు రేషన్ బియ్యం విక్రయిస్తే కార్డులు రద్దు చేస్తాం



అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి రేషన్ కార్డు అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జైనూర్ ,మండలాలోని మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ముఖ్య అతిథిగా పాల్గొని లబ్దిదారులకు రేషన్ కార్డుల పత్రాలను అందజేశారు.

6లో



2లో

## మహిళా సంఘాల ద్వారా హస్తకళలకు ప్రోత్సాహకం

■ జాతీయ స్థాయిలో పెంబికి ఆస్పిరేషన్ బ్లాక్‌కు 4 స్థానం రావడం గర్వకారణం
■ ఆకాంక్ష హాత్ కార్యక్రమ ప్రారంభ వేడుకల్లో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

మహిళల ఆలోచనలు వెలుగులోకి తెచ్చేందుకు మహిళా సంఘాలు తోడ్పాటునిస్తాయని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో 'ఆకాంక్ష హాత్' కార్యక్రమాన్ని కలెక్టర్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వస్తు ప్రదర్శనలను వీక్షించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్‌లో పెంబి మండలంలో చేపట్టిన కార్యక్రమాలకు దేశవ్యాప్తంగా 500 మండలాల్లో పెంబి మండలానికి నాల్గవ ర్యాంకు వచ్చిందన్నారు.





## జిల్లాలో వన మహోత్సవం
# లక్ష్యాలను సాధించాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, జూలై 31 (ప్రభాత సమాచారం)**
భవిష్యత్తు తరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం-2025 కార్యక్రమంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తిగా సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా జిల్లా గ్రామీణా భివృద్ధి అధికారి కిషన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో గీత కార్మికుల సంక్షేమంలో భాగంగా 400 తాటి మొక్కలు నాటడంతో పాటు గీత కార్మికులకు మొక్కలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తు తరాలకు సహజ సిద్ధమైన, సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటే లక్ష్యాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించడం బాధ్యతగా తీసుకోవాలని, ప్రజలు తమ ఇండ్లలో మొక్కలు నాటి పరిరక్షించాలని తెలిపారు. మండలంలోని పొక్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వన మహోత్సవంలో భాగంగా 200 మొక్కలు నాటారు. అనంతరం పాఠశాల పరిధిలో కూరగాయల మొక్కలను అభివృద్ధి చేసి తాజా కూరగాయలు పొందేందుకు ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్ను ప్రారంభించారు. పాఠశాలలోని వంటశాల, విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత, హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో నాణ్యమైన, పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులను వివిధ సబ్జెకులలో పలు ప్రశ్నలు అడిగి వారి పఠనా సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే దిశగా ఏకాగ్రతతో చదవాలని, ఉన్నత స్థానాలలో నిలువాలని అన్నారు. గ్రామంలో ఆరోగ్య ఉ ప కేంద్రం ఏర్పాటులో భాగంగా అనువైన ప్రదేశం కొరకు స్థల పరిశీలన చేశారు. పల్లెదవాఖానా - ఆయుష్ భారత్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. మండలంలోని అంగ్రాజ్పల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆరోగ్య కేంద్రం పరిధిలోని గర్భిణుల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని, సమయానుసారంగా చేసుకోవలసిన పరీక్షలు, తీసుకోవలసిన మందులు, పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిల్లల వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని, వ్యాక్సినేషన్ కొరకు దూర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం లేదని, ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. చెన్నూర్ మండల కేంద్రంలోని తహశిల్దార్ కార్యాలయాన్ని తహశిల్దార్ మల్లిఖార్జున్తో కలిసి సందర్శించి రిజిస్టర్లు, రికార్డులు



పరిశీలించారు. భూభారతి కార్యక్రమంలో భాగంగా నిర్వహించి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, వివిధ రకాల ధృవపత్రాల కొరకు వచ్చిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేయాలని తెలిపారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అమృత్ 2.0 పథకం పనులను మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణతో కలిసి పరిశీలించి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మిషన్ భగీరథతో పాటు అమృత్ 2.0 ద్వారా ప్రజలందరికీ నిరంతరం త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# సంక్షేమ వసతి గృహాలను సమర్థవంతంగా నిర్వహించాలి





**మంచిర్యాల, జూలై 31 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని వివిధ సంక్షేమ శాఖల పరిధిలో నడపబడుతున్న వసతి గృహాలను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు పాలనాధికారి (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో వివిధ వెనుకబడిన తరగతుల వసతి గృహాల సంక్షేమ అధికారులకు, సిబ్బందికి ఏర్పాటు చేసిన ఒక్కరోజు శిక్షణా కార్యక్రమానికి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి పురుషోత్తంతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంక్షేమ గృహంలో తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలని, నాణ్యమైన ఆహారాన్ని అందించడం, ప్రతి రోజు తప్పకుండా భోజనం పట్టికలో చూపిన విధంగా ఏ రోజు పెట్టవలసిన ఆహార పదార్థాలను ఆ రోజు తప్పనిసరిగా అందించాలని తెలిపారు. వేడిగా వండిన పదార్థాలను మాత్రమే వడ్డించాలని, ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులు వినియోగించాలని తెలిపారు. వసతి గృహ పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని, అవకాశం ఉన్న చోట జామ, నిమ్మ, మునగ, పనస, కరివేప చెట్లను పెంచాలన్నారు. సిబ్బంది బాధ్యతగా వ్యవహరించి పిల్లలు యొక్క ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. అలాగే సంక్షేమాధికారులు శిక్షణ పొందిన వారు విద్యార్థుల చదువుల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ క్వాలిటీ కో ఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి, ఎ.డి. హెచ్.ఎం.ఓ. ప్రసాద్ , మెడికల్ ఆఫీసర్ శివ ప్రతాప్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ తిరుమల, సహాయ అభివృద్ధి అధికారి భాగ్యవతి, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారులు మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు. బండ శాంకరీ, సుమన్, కొండు జనార్ధన్ లు పాల్గొన్నారు.



## ఆదివాసి సేన మండల ఆధ్యక్షునిగా అత్రం శ్రీకాంత్

**బజార్హత్నూర్, జూలై 31 (ప్రభాత సమాచారం)**
ఆదివాసి సేన మండల కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని మడగూడ గ్రామంలో ఆదివాసి సేన మండల కమిటీ నూతన కార్యవర్గాన్ని మడగూడ గ్రామ పటేల్, మడగూడ రాయి సెంటర్ రాయి సెంటర్ సార్మేడి ఆధ్వర్యంలో ఆదివాసి సేన జిల్లా ఆధ్యక్షులు రాయిసిడం జంగు పటేల్ అధ్యక్షతన ఆదివాసి సేన నాయకులతో మడ గూడ గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి అదివాసి సేన మండల నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఆదివాసి సేన మండల కమిటి ఆధ్యక్షులుగా అత్రం శ్రీకాంత (ధరంపూరి), మండల ఉపాధ్యక్షులుగా అత్రం రవి (కోత్తపల్లి), మండల ప్రధాన కార్యధర్శిగా గేడం సోనేరావు(మడగూడ), సంయుక్త కార్యధర్శిగా ఉయిక నాందేవ్ (చింతల్ సాంగ్వి), కోశాధికారిగా ఆత్రం నాగోరావు(తుకాన్ పల్లి), మండల కమిటి సభ్యులుగా మడవి నగేష్, కనక శంకర్, అత్రం తెలంగ్ రావు, మడవి శంకర్, అనక లక్ష్మన్, కోరెంగ రాజు, అత్రం మనోజ్, అత్రం ఓం ప్రకాశ్, అర్క వమాన్ రావు, అత్రం నవనీత్ మొత్తం 15 మందితో ఆదివాసి సేన మండల కమిటిని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా కోవ దౌలత్ రావు మొకాశి, ఆదివాసి సేన జిల్లా అధ్యక్షులు రాయిసిడం జంగు పటేల్, ఆదివాసి సేన జిల్లా ఉపాధ్యక్షులు ఉయక శ్యాంరావ్, మండడి లక్ష్మణ్, అడేం పోల్లన్న, కోట్నక గణేష్, దుర్వ కోసేరావు తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీ కాలేజీలో స్పాట్ అడ్మిషన్

**బెజ్జూర్, జూలై 31 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో స్పాట్ అడ్మిషన్లు ఉన్నాయని ప్రిన్సిపల్ అరుణ తెలిపారు. ఆయా గ్రూపులలో సీట్లు ఖాళీలు ఉన్నాయి. 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు అప్లికేషన్ చేసుకోవచ్చని తెలిపారు. అదే రోజున అడ్మిషన్ ఇవ్వబడును. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని తెలిపారు.పూర్తి వివరాల కోసం ప్రిన్సిపల్ అరుణ సెల్ నెంబర్:9985274136, 939809825 సంప్రదించాలని తెలిపారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ప్రవేశం కొరకు దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, జూలై 31 (ప్రభాత సమాచారం)**
2025-26 విద్యా సంవత్సరానికి గాను హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో మొదటి తరగతిలో ప్రవేశం కొరకు షెడ్యూల్డ్ కులములకు చెందిన విద్యార్థినీ, విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్- బేగంపేట నందు జిల్లాకు 2 సీట్లు కేటాయించడం జరిగిందని, అభ్యర్థులు జిల్లా వాసులై జూన్ 1, 2018 నుండి మే 31, 2019 మధ్య జన్మించి ఉండాలని, జనన ధృవీకరణ పత్రం తప్పనిసరిగా మీ-సేవ / మున్సిపల్ - కార్పొరేషన్ / తహశిల్దార్ ద్వారా జారీ చేయబడి ఉండాలని, కుల ధృవీకరణ



పత్రం తప్పనిసరిగా విద్యార్థి పేరిట జారీ చేయబడినదై ఉండాలని తెలిపారు. వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. అభ్యర్థులు కుల, ఆదాయ, జనన ధృవీకరణ పత్రాలు, ఆధార్కార్డు, రేషన్కార్డు ఇతర ధృవపత్రాలతో ఆగస్టు 8వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా దరఖాస్తు సమర్పించాలని, ఆగస్టు 10వ తేదీన నియామక కమిటీ ద్వారా లాటరీ పద్ధతిన అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సంప్రదించాలని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు భయపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**నిర్మల్, జూలై 31 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికార కాంగ్రెస్ పార్టీ భయపడడం వల్లనే రిజర్వేషన్లపై పేరుతో పాదయాత్ర చేస్తుందని బిజెపి రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్ ఆరోపించారు. గురువారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని కాంగ్రెస్ పార్టీ లేవనెత్తి దాని ముసుగులో ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కుట్రలు పందుతుందని ఆరోపించారు. బీసీలకు బిజెపి వ్యతిరేకం కాదని తమ పార్టీలో బీసీలకు ఎంతో గౌరవం ఉందన్నారు.



# పదవీ విరమణ పొందిన సిబ్బందిని సన్మానించిన డీసీపీ



**మంచిర్యాల, జూలై 31 (ప్రభాత సమాచారం)**

పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి భాస్కర్ పాల్గొని పదవీ విరమణ పొందుతున్న ముగ్గురు పోలీసు అధికారులు, కుటుంబ సభ్యులతో కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం పదవీ విరమణ పొందిన అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, 1991 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్‌లోకి ఆర్ఎస్ ఐగా ఎంపికై అంచలంచలుగా పదోన్నతి పొంది కుటుంబ సభ్యుల సహకారంతో ఎటువంటి అనారోగ్య సమస్యలు లేకుండా సంఘవిద్రవ శక్తులతో పోరాడి యాంటి ఎక్స్ట్రిమిస్ట్ ఆపరేషన్ నందు విధులను నిర్వర్తించి, ప్రస్తుత పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా కొనసాగడానికి కీలక పాత్రను పోషించి విజయవంతంగా పదవి విరమణ పొందడం జరిగింది. ఎన్.నరేష్ బాబు ఇన్స్పెక్టర్, 1983 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా వచ్చి అంచలంచలుగా సర్వీసులోని 42 సంవత్సరముల 2 నెలలు విధులను నిర్వర్తించడం జరిగింది. జే . సమ్మయ్య ఆర్ఎస్ఐ ఇన్స్పెక్టర్ గారు ,1984 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా వచ్చి అంచలంచలుగా సర్వీసులోని 41 సంవత్సరముల 6 నెలలు విధులను నిర్వర్తించడం జరిగింది. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు సంఘవిద్రోహశక్తులతో పోరాడి కీలకంగా విధులను నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణమైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. పదవి విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు సాగనంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో 13 బెటాలియన్ కమాండెంట్ మూర్తి, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్‌లు దామోదర్, మల్లేషం, శ్రీనివాస్, వామన మూర్తి, సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి, సంధ్య, మనోజ్ కుమార్, సిసి హరీష్ పాల్గొన్నారు.



## జిల్లా కోర్టు భవనానికి
# భూమి కేటాయింపు

**నిర్మల్, జూలై 31 (ప్రభాత సమాచారం)**

జిల్లా కోర్టు భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని అధికారులు కేటాయించారు. సారంగాపూర్ మండలంలోని చించోలి(బి) గ్రామ శివారులో 6.32 ఎకరాల భూమిని కోర్టు భవన నిర్మాణానికి కేటాయించారు. గురువారం ఈ స్థలాన్ని రెవెన్యూ, న్యాయ శాఖాధికారులు కలిసి పరిశీలించారు. ఈ పరిశీలనలో డిఎల్ఎస్ఏ కార్యదర్శి రాధిక, ఆర్డీఓ రత్నాకళ్యాణి, తహసిల్దార్ శ్రీదేవి, ఇతర న్యాయ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులను
# తనిఖీ చేసిన ఎంపీడీఓ



**లక్షెట్టిపేట, జూలై 31 (ప్రభాత సమాచారం)**

మండలంలోని జెండావెంకటాపూర్, తిమ్మాపూర్‌లలో నిర్వహిస్తున్న పారిశుధ్యపనులను ఎంపీడీఓ కె. సరోజ తనిఖీ చేశారు. డ్రైనేజీలలో నీరు నిలువ లేకుండ ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. జెండావెంకటాపూర్ హైస్కూల్‌లో మధ్యాహ్న బోజనం పరిశీలించారు.కిచెన్ షెడ్ ను, వంట పాత్రలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన మెనూ అమలు పరుచాలన్నారు. తిమ్మాపూర్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు ఇచ్చే ఫీడింగ్ గురించి ఆరా తీశారు. పంచాయతీ సెక్రెటరీస్ హరికృష్ణ, దుర్గాదేవి ఉన్నారు

## సీజనల్ వ్యాధులపై అవగాహన

**కుభీర్, జూలై 31 (ప్రభాత సమాచారం)**

వర్షాకాలంలో వచ్చే వ్యాధులు- తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలపై కుబీర్ పిహెచ్సి ఆరోగ్య శాఖ సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. గురువారం మండల కేంద్రం కుబీర్ లోని కస్తూర్బా గాంధీ, గిరిజన ఆశ్రమ పాఠశాల, ఎస్సీ హాస్టల్ లలో విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల వివరించారు. అనంతరం విద్యార్థులను పరీక్షించి మందు బిల్లలు అందజేశారు. ఆయా పాఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నారు.



# వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

**తాండూర్, జూలై 31 (ప్రభాత సమాచారం)**

వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు పాటిస్తే రైతులు అధిక లాభాలు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి సుష్మ అన్నారు. నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా చౌటపల్లి, తాండూర్ గ్రామాలలో వరి, పెసర పంటల క్షేత్ర సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు పలు సూచనలు చేశారు. పంటల సాగు, వాతావరణ మార్పు, పంటల స్వభావం, సీజన్‌లో వచ్చే చీడ పీడల నివారణ వాటిపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు వరి, పెసర విత్తనాలను సరఫరా చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు యూ శంకర్, ఎం వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి

**దిలావర్‌పూర్, జూలై 31 (ప్రభాత సమాచారం)**

కాల్వ తండాలో గురువారం విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి చెందినట్లు రైతు బానోతు నవీన్ తెలిపారు. ఉదయం ఎడ్లను మేత మేయడానికి వదిలిపెట్టగా పంట పొలాల్లో తెగిపోయిన వైర్లు తగలడంతో షాక్ గురై ఎద్దు మృతి చెందినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు దాని విలువ 50 వేల వరకు ఉంటుందని రైతు తెలిపారు.





## కార్మికులకు వసతులు కల్పించాలి

**మందమర్రి, జూలై 31 (ప్రభాత సమాచారం)**

ఏరియాలోని భూగర్భ గనుల్లో పనిచేస్తున్న కార్మికుల సౌకర్యార్థం గని ప్రాంగణంలో రెస్ట్ రూములు, సేఫ్టీ లాకర్లను ఏర్పాటు చేస్తామని గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా ఏఐటియుసి హామీ ఇచ్చి గుర్తింపు సంఘంగా గెలిచి నప్పటికీ ఇచ్చిన హామీని నిలబెటుకోలేదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) కార్యదర్శి అల్లి రాజేందర్ విమర్శించారు. ఏరియాలోని కేకే 5 గనిపై గురువారం నిర్వహించిన గేట్ మీటింగ్లో ఆయన కార్మికులనుద్దేశించి మాట్లాడారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిచిన తర్వాత కార్మికులకు బాట బూట్లు ఇప్పిస్తామని అన్ని గనుల్లో ప్రచారం చేసిన ఏఐటియుసి నాయకులు కార్మికులకు సకాలంలో బూట్లు పంపిణీ చేయకుండా యాజమాన్యంతో మాట్లాడామని చెప్పి తప్పించుకుంటున్నారని ఆయన మండి పడ్డారు. స్ట్రక్చరల్ సమావేశంలో కార్మికుల దుస్తులు, బూట్లు, హెల్మెట్ వంటివి భద్రపరచు కోవడానికి సేఫ్టీ లాకర్లు ఇవ్వడానికి ఒప్పుకున్నదని చెప్పిన గుర్తింపు సంఘం నాయకులు ఇప్పటివరకు ఏ ఒక్క గనిపై రెస్ట్ హాల్స్, సేఫ్టీ లాకర్లు కొత్తవి ఏర్పాటు చేసిన పాపాన పోలేదన్నారు. పాతకాలం షెడ్లల్లోనే బట్టలు, బూట్లు భద్రపరుస్తూ, వర్షం వస్తే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు నాణ్యమైన రక్షణ పరికరాలు ఇవ్వాలని అడగడమే తప్ప ఇప్పటివరకు ఇప్పించలేక పోయారని, స్ట్రక్చరల్ సమావేశంలో మాట్లాడమని చెబుతూ, ప్రతిపక్షాలను విమర్శించడమే, పనిగా పెట్టుకున్నారని గుర్తింపు సంఘం తీరుపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. కార్మికులకు రిటైర్మెంట్ రోజున బెనిఫిట్స్ అందజేస్తామని చెప్పిన గుర్తింపు సంఘం నాయకులు సన్మానాలకే పరిమితమవుతున్నారే తప్ప బెనిఫిట్స్ ఒప్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. దురదృష్ట వశాత్తు కార్మికులు చనిపోతే వారికి ఫార్మర్ అండ్ సర్వైవర్ ఎకౌంటు ఉన్న వారి నామినీ లకు పెన్షన్ రావడం లేదని దీనిపై ప్రత్యేక శ్రద్ధ కనబర చాలని కోరారు. అలవెన్స్ లపై ఆదాయపు పన్ను మాఫీని అధికారులకు ఎలాంటి కమిటీ లేకుండా అమలు చేస్తున్న యాజమాన్యం కార్మికులకు అమలు చేయడానికి కమిటీకి ఒప్పుకున్న ఘనత గుర్తింపు సంఘం ఏఐటియుసికి దక్కుతుందన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు
# క్రీడాకారులు ఎంపిక

**లక్షెట్టిపేట, జూలై 31 (ప్రభాత సమాచారం)**



మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల మరియు జూనియర్ కళాశాల మైదానంలో ఈనెల 28వ తేదీన సౌత్ జోన్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు పోటీల్లో మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల మరియు కళాశాల కి చెందిన విద్యార్థులు 12వ సౌత్ జోన్ రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ జూనియర్ స్టేట్ లెవెల్ ఛాంపియన్షిప్ పోటీలకు నలుగురు క్రీడాకారులు ఎంపికయ్యారు. గురువారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్సిఓ సేరు శ్రీధర్ ప్రిన్సిపాల్ మంగ క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆర్ శి.వొ మాట్లాడుతూ తమ పాఠశాలల్లో ఎంతో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని వారిని వెలికి తీయాలని ఉద్దేశంతోనే తమ సొసైటీ ద్వారా క్యాంపులు ఏర్పాటు చేయడంతో పాటు క్రీడల్లో శిక్షణ ఇవ్వడంతోనే పలు పథకాలు సాధించడం జరుగుతుందన్నారు. క్రీడలతోపాటు విద్య పట్ల కూడా శ్రద్ధ చూపాలని క్రీడాకారులకు సూచించారు. ఆగస్టు 3 4 తేదీలలో హనుమకొండ జే ఎన్ ఎన్ మైదానంలో జరగబోయే రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ. తిరుమల్, పి డి, పి టి లు నాంపల్లి, రాజేష్ కళాశాల మరి పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.






# బ్యాంకుల్లో భద్రత పటిష్టంగా ఉంచాలి

**బ్యాంకులలో, ఏటీఎంలలో, గోల్డ్ లోన్ కార్యాలయాలలో అలారం వ్యవస్థ సక్రమంగా పనిచేయాలి.**
**ప్రజల ఆర్థిక రక్షణకై కలిసికట్టుగా పనిచేసి నేరాల నియంత్రణకు కృషి చేద్దాం.**
**ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, జూలై 31 (ప్రభాత సమాచారం)**
బ్యాంకుల్లో భద్రత పటిష్టంగా ఉంచాలి బ్యాంకులు, ఏటీఎంలు, గోల్డ్ లోన్ కార్యాలయాలలో అలారం వ్యవస్థ సక్రమంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు.ప్రజల ఆర్థిక రక్షణకై కలిసికట్టుగా పనిచేసి నేరాల నియంత్రణకు కృషి చేద్దాం అన్నారు. బ్యాం కులలో, ఏటీఎం లలో ఉన్న భద్రత అంశాలపై ఆదిలా బాద్ ఏఆర్ హెడ్ క్వాటర్స్ లో సమీక్ష సమావేశం నిర్వ హించారు. నెలకు ఒకసారి భద్రత అంశాలలో ఏటీఎంలో వద్ద, బ్యాం కుల లాకర్ల వద్ద సెల్ఫ్ ఆడిట్ చేసుకోవాలని సూచించారు. రాత్రి సమయంలో బ్యాంకులు, ఏటీఎంల వద్ద గస్తీ నిర్వహించాలన్నారు. ఏటీఎంల వద్ద సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకోవడం మంచిదన్నారు. దొంగలు నూతన పద్ధతులను ఉపయోగిస్తున్న నేపథ్యంలో మరింత అప్రమత్తతో వ్యవహరించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రధాన బ్యాంకుల ముఖ్య అధికారులు మరియు రీజనల్ అధికారులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎంతగానో నమ్ముతూ బ్యాంకుల నందు తమ డబ్బులు నగదు బంగారు ఆభరణాలు సురక్షితంగా ఉంటాయని నమ్మి పోలీసు వ్యవస్థపై నమ్మకంతో ఉంటారని దానిని ఓమ్ము చేయకుండా కలిసికట్టుగా పనిచేస్తూ నేరాల నియంత్రణకు కృషి చేద్దామని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ముఖ్యంగా బ్యాంకు లాకర్ల నందు ఏటీఎంల నందు బ్యాంకు చెస్టుల నందు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం కలిగిన సెన్సార్ లను సీసీటీవీ కెమెరాలను అలారం వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ అలారం వ్యవస్థ బ్యాంక్ అధికారులకు దగ్గర్లో ఉన్న పోలీసు అధికారులకు వచ్చే విధంగా చూడాలన్నారు. నెలకు ఒకసారి ఏటీఎంలో వద్ద బ్యాంకుల వద్ద భద్రతా చర్యలు విషయంపై సెల్ఫ్ ఆడిట్ చేసుకుంటూ పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. రాత్రి సమయాలలో ప్రత్యేకంగా బ్యాంకుల వద్ద ఏటీఎం ల వద్ద గస్తీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఏటీఎంల వద్ద సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకోవడం మంచిదని సూచించారు. అధిక మొత్తంలో నగదు తరలించే సమయంలో వీలైనంత సెక్యూరిటీ సిబ్బందిని అప్రమత్తంగా ఉండే వారిని నియమించుకోవాలని సూచించారు. జాతీయ రహదారితో ఉన్న ఏటీఎం ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని దానితోపాటు వారాంతపు సమయం లో ఎక్కువ నగదు ఉండకుండా బ్యాంకు నియమాలను అతిక్రమించకుండా తగు చర్యలను చేపట్టాలని సూచించారు. దొంగలు నవీన పద్ధతులను ఉపయోగించడం తో మరింత అప్రమత్తతో వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా ప్రస్తుత సమాజంలో సైబర్ క్రైమ్ పెరిగిపోయిన కారణంగా మోసాలకు పాల్పడుతున్న వారి అకౌంట్లను ఫ్రీజ్ చేసే విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని దీనికి జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేకంగా ఒక సైబర్ క్రైమ్ బృందాన్ని ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. మ్యూల్ అకౌంట్ ల సమాచారం వివిధ బ్యాం కుల సమన్వయంతో పోలీసు అధికారులతో కలిసికట్టుగా ఉంటూ నేరాల నియంత్రణ కృషి చేయాలని సూచించారు. ప్రతి ఏటీఎంల నందు రెండు డివిఆర్లు ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న బ్యాంకులు ఏటీఎంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ నిరంతరం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, సిహెచ్ కరుణాకర్ రావు, కె ఫణిదర్ పాల్గొన్నారు.



## ఆరోగ్య ఉప కేంద్ర భవన నిర్మాణనికి భూమి పూజ

**ముథోల్, జూలై 31 (ప్రభాత సమాచారం)**
ప్రజలకు మెరుగైన ఆరోగ్యకరమైన జీవనం అందించేందుకు సరిపడా ప్రభుత్వ ఆసుపత్రులు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సుమారు 16 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణానికి ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ స్థానిక బిజెపి నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. అందుబాటులోకి ఆరోగ్య ఉప కేంద్రం వస్తే ప్రజలకు సమస్యలు తీరుతాయని అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రాజేశ్వర్, మాజీ సర్పంచ్ సతీశ్వర్ రావు, మండల బిజెపి అధ్యక్షుడు సాయినాథ్ పటేల్, బిజెపి నాయకులు ప్రతాప్ రావు,బి.రమేష్,సాయినాథ్,శివాజీ పటేల్, మాజీ ఎంపీపి విశ్వనాథ్, జిడ్డు సుభాష్, శ్రీనివాస్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీసు సిబ్బందిని సన్మానించిన ఎస్పీ

**ఆదిలాబాద్, జూలై 31 (ప్రభాత సమాచారం)**
పోలీసు వ్యవస్థలో సుదీర్ఘకాలం పాటు సేవలందించి గురువారం పదవీ విరమణ పొందుతున్న ఇద్దరు అధికారులను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తన కార్యాలయానికి ఆహ్వానించి కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువా పూలమాలలతో సత్కరించి బహుమతి ప్రధానం చేసి సన్మానించడం జరిగింది. పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికారులు సాయుధ దళంలో చురుకుగా విధులు నిర్వర్తిస్తూ అధికారుల మరియు పలువురు ఎస్పీలచే ప్రశంసలు పొందిన ఎఆర్ఎస్ఐ జి సంతోష్ రెడ్డి మరియు ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తిస్తున్న రాథోడ్ గణపతి లు పదవీ విరమణ పొందడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ అనంతరం ఇద్దరు అధికారులు కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని కోరుకున్నారు. వీలైనంతవరకు వ్యాయామం చాతనైన పనులు చేస్తూ



ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఉండాలని తెలిపారు. ఎలాంటి సహాయ సహకారాలైన జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, ఏఆర్ డిఎస్పి కమతం ఇంద్ర వర్ధన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, సిసి కొండ రాజు, సిబ్బంది వామన్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎలుగుబంటి దాడిలో గాయపడిన వ్యక్తికి నష్టపరిహారం అందజేత

**ఆదిలాబాద్, జూలై 31 (ప్రభాత సమాచారం)**
గురువారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా తన ఛాంబర్లో ఎలుగుబంటి దాడిలో గాయపడిన ఆదివాసీ కొలం గిరిజనుడు ఇటీవలే మే నెలలో ఎలుగుబంటి దాడిలో గాయపడిన చాకటి. దేవ్ రావ్ జైతు వాఘాపూర్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామల దేవి గార్ల చేతుల మీదుగా 50,000/ల



ముఖ్యమంత్రి సహాయనిది చెక్ ను అందజేయడం జరిగింది. యాభై వేల రూపాయల చెక్ ను తీసుకున్న బాధితుడు చాకటీ. దేవ్ రావ్ మాట్లాడుతు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు భూపెల్లి.శ్రీధర్, కుదురుపాక. సురేష్. మర్సకోల. అశోక్ మర్సకోల. గౌతమ్ పాల్గొన్నారు.



## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**

**బెల్లంపల్లి, జూలై 31 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత పూర్తిస్థాయిలో నెరవేర్చలేక విస్మరించిందని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆరోపిం చారు. గురువారం రోజున బిఆర్ఎస్ పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అధ్యక్షతన పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈ సంద ర్భంగా సభాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం అధి కారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమ యంలో ప్రజలకు హామీ ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసంచేసిందని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా అమలుచేసిన అనేక పథకాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం నీరుగార్చి రాష్ట్ర ప్రజలను ఇబ్బందులకు గురిచేసింద న్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వంపైన వ్యతిరేఖత మొదలయ్యిందని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలందరూ బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులకే మద్దతు ఇస్తారని,బిఆర్ ఎస్ పార్టీ సైనికులందరూ అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సంబంధిత సమస్యలపై పోరాడి సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా చూడాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమేనని,నేడు పార్టీ కష్టకాలంలో ఉన్నా పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతీ ఒక్కరికీ రానున్న కాలంలో పార్టీ పరంగా మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ, పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షులు నూనేటి సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బత్తుల సుదర్శన్ నియోజకవర్గ ఏ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు,పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు,సభ్యులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేత

**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**జైనూర్, జూలై 31 (ప్రభాత సమాచారం)**
అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి రేషన్ కార్డు అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జైనూర్ ,మండలాలోని మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ముఖ్య అతిథిగా పాల్గొని లబ్దిదారులకు రేషన్ కార్డుల పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని అన్నారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు రాకపోతే దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.రేషన్ కార్డులు వలన పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు.ప్రభుత్వం దొడ్డు బియ్యం కాకుండా సన్నబియ్యం పంపిణీ చేస్తుందని, లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఎవరైనా రేషన్ బియ్యాన్ని అమ్మితే వారి రేషన్ కార్డు ను రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు.అర్హులైన లబ్దిదారులు ఆడిషన్స్, కొత్త కార్డులు 2508 లబ్దిదారులకు ,కలసి రేషన్ కార్డుల పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు




కాలెక్టర్ డేవిడ్ , ఆర్డీఓ లోకేశ్వర్ రావ్ ,తహసీల్దార్ ఆడ బీర్ షా, ఎంపిడిఓ, సుధాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాత్, కొడప హన్ను పటేల్ ,కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్ అబ్దుల్ ముఖిద్ , మాజీ ఎంపీటీసీ అజ్జు లాల మెస్రం అంబాజీ రావ్ , కనక గంగారాం కొట్నక దౌలత్ హైదర్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలను నియంత్రణకు పోలీసులు
# పకడ్బందీ చర్యలు తీసుకోవాలి
### జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్

**కాగజ్‌నగర్, జూలై 31 (ప్రభాత సమాచారం)** నేరాలను నియంత్రణకు పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. కాగజ్‌నగర్ రూరల్ పోలీస్‌స్టేషన్‌ను గురువారం ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం పెండింగ్ సమస్యలప ఎస్‌హెచ్‌వోను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో డీఎస్పీ రామానుజం, రూరల్ సీఐ కుమార స్వామి, ఎస్సై సందీప్ సిబ్బంది ఉన్నారు.

**పోలీసులను నిర్భయంగా సంప్రదించాలి..**

మహిళలు, పిల్లలపై ర్యాంగింగ్ ఈవ్‌టీజింగ్, లైంగిక వేధింపలుకు గురైనట్లయితే పోలీసులను నిర్భయంగా



సంప్రదించవ్చని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. స్థానికంగా గురువారం ఆయన మాట్లాడారు. భరోసా కేంద్రం ద్వారా జూలై నెలలో గ్రామాల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏడు అవగాహన సదస్సులు కల్పించడంతో పాటు ఒక రేప్, ఒక పోక్సో కేసు, మూడు గృహాల పరిశీలించినట్లు తెలిపారు. మహిళలు, చిన్న పిల్లల రక్షణ కోసం, భరోసా సెంటర్‌లు పని చేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయ పడోద్దని ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటా మన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, పోక్సో చట్టం, షీ టీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్, భరోసా టీం తదితర సేవలపై అవగాహన కల్పించడానికి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా పిల్లలు, మహిళలు వేధింపులకు గురైనట్లయితే నేరుగా పోలీసును సంప్రదించాలని చెప్పారు. వివరాలను భరోసా సెంటర్ 8712670561 నంబరుకు తెలియజేయాలని సూచించారు.

---



## వెనుకబడిన విద్యార్థులపై
# దృష్టి సారించాలి

**విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి**

**వంటలకు తాజా కూరగాయలనే వాడాలి**

**వసతి గృహ పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలి**

**అదనపు కలెక్టర్ దీపక్ తివారి**

**ఆసిఫాబాద్, జూలై 31 (ప్రభాత సమాచారం)** చదువులో వెనుకబడిన విద్యార్థులపై అధ్యాపకులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురు వారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి రిజిస్టర్లు పరిశీలించారు. విద్యార్థుల హాజరు పట్టిక, మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నా రు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేసే విధంగా అనేక కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్య మైన విద్యను అందించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో కళావాల విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పిం చడంతో పాటు నిష్ణాతులైన అధ్యాపకులతో విద్యాబోధన అందించాలని చెప్పారు. వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. కళాశాలలో చేయాల్సిన మరమ్మతులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. అనం తరం ఆర్‌ఆర్ కాలనీలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలన్నారు.

---

# ఏకకాలంలో విస్తృతంగా పోలీసుల తనిఖీలు

**ఆదిలాబాద్, జూలై 31 (ప్రభాత సమాచారం)** నేరాల నియంత్రణకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు నాకాబంది నిర్వహించారు. ఎస్పీ అఖిల్ మహజాన్ ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 7:30 వరకు జిల్లాలో పూర్తిగా జిల్లా సరిహద్దుల్లో, పట్టణాల్లో ఏకకాలంలో డీఎస్పీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు నాకాబంది నిర్వహించారు. మొత్తం 20 పోలీస్ స్టేషన్ ల పరిధిలో నిర్వహించిన నాకాబందిలో 36 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు, నంబర్ ప్లేట్ లేని 41 వాహనాలు, 15 సరైన ధ్రువపత్రాలు లేని ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. నకిలీ పురుగుల మందు బాటిళ్లు తరలిస్తున్న ఒక కారు స్వాధీనం చేసుకుని, నిందితుడు రామేశ్వర్ పై కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు.



---

## విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన
# ఉద్యోగులకు షోకాజ్ నోటీస్



**ఉట్నూర్, జూలై 31 (ప్రభాత సమాచారం)** విద్యారంగాన్ని బలోపేతం చేసి విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందు కు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో భాగంగా విధుల పట్ల నిర్లక్ష్యం, అలసత్వం వహించిన ఉద్యోగులకు షోకాజ్ నోటీస్, స్థానచలనం చర్యలు తీసుకోవడం జరిగిందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా తెలిపారు. గురువారం జిల్లాలోని బోథ్ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మి కంగా తనిఖీ చేసి వంట మనిషి సుకుమాబాయి, కామా టి సావిత్రిబాయి లకు షోకాజ్ నోటీసులు జారీ చేయ డంతో పాటు సి.ఆర్.టి. లాల్ సింగ్ కు స్థానచలనం చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ బోథ్ బాలుర వసతి గృహం విద్యార్థులు చేసిన ఫిర్యాదు మేరకు ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాలలోని స్టాక్ రిజిస్టర్లు, విద్యార్థుల హాజరు పట్టిక, కూరగాయలు, వంట సామాగ్రి, విద్యార్థులకు అందిస్తున్న మెనూ, త్రాగునీరు, మరుగుదొడ్లు, పరిసరాలను పరిశీలించడం పరిశీలించి, పాఠశాలలో మరుగుదొడ్లు సరిగా లేనందున ఒక్కరోజులో మర మ్మత్తులు చేయాలని ఎ.ఈ. సునీల్ ను ఆదేశించారు. ఫ్యాన్లు సరిగా రాకపోవడంతో సాయంత్రంలోగ మరమ్మత్తు చేయించాలనివ సతి గృహ పర్యవేక్షకుడు నామ్‌దేవ్‌ను ఆదేశించారు. విద్యార్థుల పట్ల అనుచి తంగా ప్రవర్తించిన సి.ఆర్.టి. ను వేరే ప్రాంతానికి పం పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించకపో వడంతో కుక్, కామాటీలకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వ్యాధుల వ్యాప్తిని నివారించడంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వర్షపు నీరు నిలువ లేకుండా తొలగించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని అధికారుల ను ఆదేశించారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా సబ్జెక్టుల వారీగా విద్యాబోధన చేయడంతో పాటు ప్రతి రోజు స్టోర్ రూమ్, వంటగది శుభ్రంగా ఉండేలా చూడడంతో పాటు విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి సబ్జెక్టుల వారీగా విద్యార్థుల పఠన సామర్థ్యాలను పరీక్షిం చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

---

# ప్రభుత్వ దవాఖానాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి



## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**తానూర్, జూలై 31 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం తానూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పలు విభాగాలను తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ విభాగాలు, స్టోర్, ఇంజ క్షన్ రూమ్, మందుల గదులను కలెక్టర్ పరిశీలించారు. వైద్యులను, సిబ్బందిని వివిధ అంశాలపై ప్రశ్నించి పలు సూచనలు చేశారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. బాలింతలు, గర్భిణీలకు ప్రత్యేక పర్యవేక్షణలో వైద్య సేవలు అందించాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యస దుపాయాలు అందుబాటులో ఉండేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ మహేందర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# రోస్టర్ విధానంతో మాలలకు తీరని అన్యాయం

## జాతీయ మాల మహానాడు
## రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్

**లక్షెట్టిపేట, జూలై 31 (ప్రభాత సమాచారం)** ఏకపక్ష రోస్టర్ విధానంలో మాలలకు తీరని అన్యాయం జరుగుతుం దని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అన్నారు. గురువారం పట్టణంలోని విశ్రాంతి భవనంలో జరిగిన మాల మహానాడు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్సీ వర్గీకణ రోస్టర్ జీవో 99వలన మాలజాతి నిర్వీర్యం అవుతుం దని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నీట్‌లో పదోన్న తులు, మెడికల్ సీట్లు, ఇంజనీరింగ్‌లో రోస్టర్ విదా నాన్ని ఆపేసి జీవో 99ని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. దీని వలన విద్యార్థుల భవిష్యత్ అంధకారంగా మారుతుందన్నారు. రోస్టర్ విధానంపై సీఎం రేవంత్ రెడ్డి పునరాలోచన చేయాలని లేదంటే ఆగస్టు నెలలో చలో హైదరాబాద్‌కు పిలుపునిస్తా మని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తొగరు సుధా కర్, పాల్తెపు శంకర్, పలిగిరి కనకరాజు, బందెల బెంజి మెన్, జిల్లా అధ్యక్షుడు గజ్జెల్లి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసి డెంట్ నక్క శ్రీనివాస్, మండల అధ్యక్షుడు గరిసె



రవీందర్, పొల్లు శ్రీనివాస్, బొల్లం రాంకుమార్, ఉసిల్ల విజయ్, దాసరి రాములు, బండ రవి, చంద్రయ్య, ప్రేంసాగర్ తదితరులు పాల్గొన్నారు.








# మహిళా సంఘాల ద్వారా హస్తకళలకు ప్రోత్సాహకం



**జాతీయ స్థాయిలో పెంబి మండల ఆస్పిరేషన్ బ్లాక్‌కు నాల్గవ స్థానం రావడం గర్వకారణం**

**ఆకాంక్ష హాత్ కార్యక్రమ ప్రారంభ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్, జూలై 31 (ప్రభాత సమాచారం)**

మహిళల ఆలోచనలు వెలుగులోకి తెచ్చేందుకు మహిళా సంఘాలు తోడ్పాటునిస్తాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం సాయంత్రం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో ఆకాంక్ష హాత్ కార్యక్రమాన్ని కలెక్టర్ ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వస్తు ప్రదర్శనలను ఎమ్మెల్యేతో కలిసి వీక్షించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో పెంబి మండలంలో చేపట్టిన కార్యక్రమాలకు గాను దేశవ్యాప్తంగా 500 మండలాలకు గాను పెంబి మండలానికి 4 వ ర్యాంకు వచ్చిందని అన్నారు. పెంబి మండలాన్ని ఉత్తమ మండలంగా తీర్చేలా కృషిచేసిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. త్వరలోనే పలువురు జిల్లా ఉన్నతస్థాయి అధికారులు రాష్ట్రస్థాయిలో జరగబోవు కార్యక్రమంలో గవర్నర్ చేతుల మీదుగా కాంస్య పతకాన్ని అందుకోనున్నట్లు తెలిపారు. పెంబి మండలాన్ని ఆస్పిరేషన్ నుంచి ఇన్స్పిరేషన్ మండలంగా మార్చమని అన్నారు. మూడు నెలల పాటు జరిగిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమం వల్ల సాధ్యమయింది అన్నారు. పెంబి మండలానికి విద్య, వైద్యం, వ్యవసాయం, పోషణ, సాంఘీక అభివృద్ధి అంశాల్లో మెరుగైన వృద్ధి సాధించామని తెలిపారు. గర్భిణీ స్త్రీ ల నమోదు, డయాబెటిస్ స్క్రీనింగ్, సప్లిమెంటరీ న్యూట్రీషియన్‌లలో వందశాతం, పరిపూర్ణత సాధించడంతో పాటుగా భూహెల్త్ కార్డుల జారీలో 70 శాతం, మహిళా సంఘాల రుణాల విషయంలో 94 శాతం పరిపూర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. మహిళా సంఘాలు ప్రభుత్వం అందించే రుణాలు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని అన్నారు. నీతి అయోగ్ ఆకాంక్ష హాత్ కార్యక్రమం నేటి నుంచి ఆగస్టు 4 వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐదు రోజులపాటు మహిళా సంఘాల హస్తకళలు ప్రదర్శనలతో పాటు, అమ్మకాలు ఉంటాయని చెప్పారు. ఆ తర్వాత ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, నీతి అయోగ్ పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ నకు జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకు రావడం సంతోషకరమైన విషయమని అన్నారు. తెండి మండలం ఉత్తమ స్థానంలో నిలిచేందుకు కృషిచేసిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా అధికారు, పెంబి మండల అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అధికారులు అంకితభావంతో పనిచేయడంతోనే ఉత్తమ ర్యాంకు సాధ్యమైందని అన్నారు. మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ సొంత కాళ్లపై నిలబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలను ప్రదర్శించారు. పెంబి మండల అధికారులు, అంగన్వాడీలు, ఏఎన్ఎం, ఆశాలు, ఇతర ఫ్రంట్ లైన్ ఉద్యోగులను కలెక్టర్ ఎమ్మెల్యేలు శాలువాతో సన్మానించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమ ప్రారంభానికి ముందు అంబేద్కర్ కలెక్టర్, అదన కలెక్టర్, ఎమ్మెల్యే తో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా అధికారులు, పెంబి మండల అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, మహిళా స్వయం సంఘాల సభ్యులు పాల్గొన్నారు.










# ఏడవకురా బుజ్జి.. నేనున్నాగా

## చిన్నపిల్లల పట్ల మమకారం చూపెడుతున్న కలెక్టర్

పరిపాలన సమావేశంలో బిజీగా ఉండే జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిల్లలపై ప్రేమను చూపుతూ ఎక్కడ ఉన్నా వారి వద్ద నుంచి తన ఒడిలోకి తీర్చుకొని బుజ్జికన్నా ఏడవకురా అంటూ పిల్లలను పలకరిస్తున్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో చిన్నపిల్లలతో వచ్చిన తల్లిదండ్రుల వద్దకు వెళ్లి వారి సమస్యలు ఓపికగా విని వారి పిల్లలను ఆప్యాయంగా దగ్గర తీసుకొని క్యూట్ బేబీ స్మార్ట్ బేబీ వెరీ నైస్ అంటూ జిల్లా కలెక్టర్ పాప తల్లిని పలకరిస్తూ ఆసక్తిని చూపుతున్నారు. గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన ఓ కార్యక్రమంలో తల్లి మాట్లాడుతుండగా పాప అల్లరి చేయడంతో అక్కడే ఉన్న కలెక్టర్ ఆ పాపను దగ్గరికి తీసుకొని ఆప్యాయంగా పలకరించారు పిల్లలపై ఉన్న ప్రేమను మరోసారి చాటిచెప్పారు.









# మురుగు కాలువల నిర్మాణం చేపట్టాలి



కాగజ్‌నగర్, జూలై 31 (ప్రభాత సమాచారం)

కాగజ్‌నగర్ పురపాలకలో రహదారులు, మురుగు కాల్వల నిర్మాణం చేపట్టాలని సిపిఎం ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ రాజేందర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఆనంద్, ముంజం శ్రీనివాస్ మాట్లాడుతూ... 1952లో ఏర్పడిన కాగజ్ నగర్ మున్సిపాలిటీ పాలకులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధికి నోచుకోలేదన్నారు. దీనికి ప్రధాన కారణం మాస్టర్ ప్లాన్ లేకపోవడమే నన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రహదారులు విస్తరించకపోవడం, మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనలకే పరిమితమైందన్నారు. మున్సిపాలిటీలో మురుగు కాలువలు, ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలను అరికట్టడంలో అధికారులు విఫలమైనట్లు ఆరోపించారు. పట్టణంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. సత్వరమే చర్యలు తీసుకోవాలని అవినీతిపత్రంలో కోరారు.



## తెలంగాణ యువ కబడ్డీ లీగ్ ఛాంపియన్ షిప్‌కు ఎంపిక పోటీలు

ఆసిఫాబాద్, జూలై 31 (ప్రభాత సమాచారం)

జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర యువ కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలకు బాలురుల జిల్లా స్థాయి ఎంపిక పోటీలను ఆగస్టు 2 న జిల్లా కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎంపికైనవారు ఆగస్టు 3న ఎల్బీ స్టేడియంలో యువ తెలంగాణ ప్రీమియర్ లీగ్ కబడ్డీ పోటీలలో ప్రాతినిధ్యం వహిస్తారు. ఎంపికైన వారిని 8 టీములుగా ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆగస్టు 27 నుండి నవంబర్ వరకు తెలంగాణ ప్రీమియర్ లీగ్‌లో పాల్గొంటారు. ఎంపికైన వారికి పారి తోషకం ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల కబడ్డీ క్రీడాకారులు 27.03.2003 తర్వాత పుట్టిన వారికి అవకాశం కల్పించిన్నారు. క్రీడాకారులు వచ్చేటప్పుడు ఒక ఆధార్ కార్డ ,రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ,రిజిస్ట్రేషన్ ఫీజు 100 రూపాయలు తీసుకొని అసోసియేషన్ కోచ్ రాకేష్ కు ఉదయం 9 గంటలకు రిపోర్ట్ చేయగలరని జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అత్రం ధర్మారావు, కార్యవర్గ సభ్యులు అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. పూర్తి వివరాలకు 8247096710, 9441734946 సంప్రదించాలని సూచించారు.

## వైద్యానికి జనహిత సేవా సమితి ఆర్థిక సహాయం

బెల్లంపల్లి, జూలై 31 (ప్రభాత సమాచారం)

బెల్లంపల్లి జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మేడి వినయ్ వైద్య సహాయానికి దాతల సహకారంతో గురువారం రూ.24 వేలు ఆర్థిక సాయం చేశారు. బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన మేడి వినయ్ కుటుంబ సభ్యులకు రూ.24,000/- చెక్కును జనహిత సేవా సమితి ద్వారా అందజేశారు. జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ... బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన మేడి వినయ్, 27 ఆదివారం రాత్రి ఏడు గంటల సమయంలో బెల్లంపల్లి సాయి బాబా గుడి దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్, బైక్ ఢీకొని తీవ్ర గాయాలై ప్రాణాపాయ స్థితిలో మంచిర్యాలలోని మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. తండ్రి మేడి శ్రీనివాస్ కూలి పని చేస్తు వినయ్ వంట పని క్యాటరింగ్ చేస్తు జీవనం సాగిస్తున్న ఆ కుటుంబానికి వైద్య ఖర్చులు ఆర్థిక భారం కావడంతో జనహిత సేవా సమితి దాతల నుండి సేకరించిన రూ.24,000లను కుటుంబ సభ్యులకు అందజేశామని తెలిపారు.



## పోలీస్ అక్క..గాంజా గస్తీ నిర్మల్ ఎస్పీ మత్తు పదార్థాలపై ప్రయోగం

నిర్మల్, జూలై 31 (ప్రభాత సమాచారం)

నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల అమలు చేస్తున్న పోలీసు అక్క కార్యక్రమంలో మరో వినూత్న ప్రయోగం అమలుకు చర్యలు చేపట్టారు. తమ శాఖలో పనిచేస్తున్న మహిళా పోలీస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి, మిషన్ గంజా గస్తీ కింద మహిళా పోలీసులతో మత్తు పదార్థాల పై యువ తకు సందేశం ఇవ్వడంతో పాటు అక్రమ రవాణాపై దృష్టి సారిస్తున్నారు. గత ఆరు నెలలుగా ప్రభుత్వ కేజీ బీవీ పాఠశాలల్లో పోలీసు అక్కలు నేరుగా పిల్లల చెంత కు వెళ్ళి, నెలలో ఒకరోజు వారితో గడిపి విద్యార్థుల సాధక బాధకాలను తెలుసుకుంటూ, పిల్లలతో మమేకమై ఉత్సాహంగా సమయం గడుపుతూ, వారితో కలసి భోజనం చేసి, విద్యార్థుల్లో నమ్మకం, ఆత్మవిశ్వాసం పెంపొందించేలా పోలీసు అక్కలు తమ పాత్రను పోషిస్తున్నారు. "పోలీస్ అక్కలు తమ స్టేషన్ పరిధిలో, గంజాయి సంబంధిత కార్యకలాపాలను నిర్మూలించడంలో చురుకుగా పాల్గొ నాలని, మాదక ద్రవ్యాల నిర్మూలన పై పోలీసు అక్కలు యువతకు అవగాహన కార్యక్రమాలు కల్పించి, యువతను చైతన్య పరచాలని సూచించారు. సమీక్ష అనంతరం గంజా గస్తీ ప్రచారంలో పాల్గొననున్న పోలీస్ అక్కలకు బ్యాడ్జిలు, బ్యాగులు, టీ-షర్టులు పం పిణీ చేశారు.

## వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి



జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి హరీష్‌రాజ్

లక్షెట్టిపేట, జూలై 31 (ప్రభాత సమాచారం)

వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హరీష్‌రాజ్ సూచించారు. లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీ లోని పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు ల్యాబ్, ఫార్మసీని తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం పరిస రాలను పరిశీలించారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ పీహెచ్‌సీ పరిధిలోని సూపర్‌వైజర్‌లు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. సూపర్‌వైజర్లు, ఆశా, ఆరోగ్య కార్యక ర్తలు సమన్వయంతో పనులు చేపట్టాలన్నారు. ఆశా, ఆరోగ్య కార్యకర్తలు గ్రామాల్లో పర్యటిస్తున్న విషయాలను వెంటనే అధికారులకు తెలియజే యాలన్నారు. సూపర్‌వైజర్‌లు ఆరోగ్య ఉపకేంద్రాల్లో, ఆయు ష్మాన్ కేంద్రాల్లో అందుబాటులో ఉండాలని తమ పరిధిలోని గర్భిణుల ఈటీడీ వివరాలు అందుబాటులో ఉంచుకోవాల ని సూచించారు. సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది అప్రమ త్తంగా ఉండాలని సూచించారు.

## నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మందమర్రి, జూలై 31 (ప్రభాత సమాచారం)

నిరుపేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కదారి జీవన్ కుమార్ స్పష్టం ఆ చేశారు. మండలంలోని అందుగులపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం లబ్ధిదారులకు మంజూరైన నూ తన రేషన్ కార్డులను పంపిణీ చేసి మాట్లాడారు. గత బిఆ ర్ఎస్ ప్రభుత్వం 10 సంవ త్సరాల పాలనలో రేషన్ కార్డులు మంజూరు చేసిన దాఖలాలు లేవని విమర్శించారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని తద్వారా బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఆరు గ్యారం టీల అమలుకు అమలుకు కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వీరేందర్, కాంగ్రెస్ నాయకులు బైరినేని లక్ష్మణ్, రేషన్ డీలర్ వెంకట రెడ్డి లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

ఆసిఫాబాద్, జూలై 31 (ప్రభాత సమాచారం)

కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలిచి కాంగ్రెస్ జెండాను ఎగుర వేయాలని ఏఐసీసీ కార్యదర్శి సుభాష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్సీ దండె విఠల్‌తో కలిసి ఏర్పాటు చేసిన రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ కార్యక్రమంలో మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ కోసం పని చేసే వారికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. వార్డు, గ్రామ స్థాయిలో బలోపేతంగా ఉంటేనే పార్టీ బలోపేతం అవుతుందని చెప్పారు. ఆ దిశగా కార్యకర్తలు చర్యలు తీసు కోవాలని సూచించారు. సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, నాయకులు గణపతి, బాలేష్, రామయ్య, ప్రకాష్‌రావు, రమేష్, చరణ్, వసంత్‌రావు, మహేష్‌గౌడ్, మునీర్ అహ్మద్, గోపాల్‌నాయక్, శివ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన వ్యక్తికి పదేళ్ల జైలు

కాగజ్‌నగర్, జూలై 31 (ప్రభాత సమాచారం)

పెళ్లి చేసుకుంటానంటూ న మ్మించి యువతిని మోసం చేసిన కేసులో ఈస్గాం మండలానికి చెందిన మోహనంద్ సర్కార్కు జిల్లా సెషన్స్ కోర్టు 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.25,000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును జడ్జి ఎంవీ రమేష్ ప్రకటించారు. ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మోహనంద్ సర్కార్ (ఆర్మీ ఉద్యోగి) తనకు పరిచయమైన యువతిని ప్రేమిస్తున్నా నంటూ శారీరకంగా వాడుకున్నాడు. ఘటనపై 2019 జూలై 30న బాధిత యువతి ఈస్ ం పోలీసులకు ఫి ర్యాదు చేసింది. కేసులో ఐదుగురు విచారణాధికారులు దర్యాప్తు నిర్వహించగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో పలు సాక్ష్యాలను కోర్టులో ప్రవేశపె ట్టారు. తద్వారా నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి శిక్ష విధించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన కాగజ్ నగర్ డీఎస్పీ రామానుజం, సీఐ కుమా రస్వామి, ఈస్గాం ఎస్ఐ కళ్యాణ్, పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# వడ్డీ వ్యాపారుల అత్యాశ.. కేటుగాళ్ల దురాశ..!



- నాలుగు కోట్లతో ఫరారైనా సబ్బులోడు..!
- 7కోట్లతో ఫరారైనా ఐరన్ అండ్ హార్డ్వేర్ వ్యాపారి
- వడ్డీలకు డబ్బులు తీసుకొని తిరిగి చెల్లించకుండా ఫరార వుతున్న కేటుగాళ్ళు
- అత్యాశకు పోయి నిండా మునుగుతున్న వ్యాపారులు
- లక్షెట్టిపేటలో మోసగాళ్ల మాయాజాలం
- జోరుగా సాగుతున్న అక్రమ వడ్డీ దందా
- లక్షెట్టిపేట ప్రాంతంలో ఐదు వందలకు పైగా వడ్డీ వ్యాపారులు
- ఏటా కోట్లలో వడ్డీ వ్యాపారం
- పట్టించుకోని ఆదాయపు పన్ను శాఖ

(ప్రభాత సమాచారం ప్రత్యేక ప్రతినిధి )

బతుక నేర్చిన కేటుగాళ్ళు.. ఇతరుల బతుకులను ఛిద్రం చేస్తున్నారు. అత్యాశ పరులైన వడ్డీ వ్యాపారుల నడ్డి విరిచి పారిపోతున్నారు. వ్యాపార రంగంలో అభివృద్ధి చెందుతున్న లక్షెట్టిపేట వ్యాపారం పేరుతో దుకాణం తెరిచి వడ్డీ వ్యాపారుల దగ్గర కోట్లాది రూపాయలు వడ్డీకి తీసుకొని వారికి కుచ్చు టోపీ ఫరారౌతున్నారు. ఇక్కడ ప్రతి సంవత్సరం ఈ సంఘటనలు జరుగడం పరిపాటైపోయింది. వడ్డీ వ్యాపారులు కూడ అత్యాశకు పోయి అధిక వడ్డీ వస్తుందని నమ్మి కేటుగాళ్ళకు కోట్లలో అప్పులు ఇస్తున్నారు. అక్రమ వడ్డీ వ్యాపారం చేస్తున్న వడ్డీ వ్యాపారులు అక్రమంగా సంపాదిస్తున్న డబ్బును బ్యాంకుల్లో పెట్టుకొంటే ఇబ్బందులు వస్తాయని భావించి అక్రమంగా వడ్డీలకు తింపుతున్నారు. లక్షెట్టిపేట ప్రాంతంలో 500 మందికి పైగా వ్యాపారులు వడ్డీ వ్యాపారం చేస్తున్నారు. ఏటా కోట్లలో వ్యాపారం సాగు తుంది. అక్రమ వడ్డీ వ్యాపారంపై పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండగా ఆదాయపు పన్ను శాఖ నిమ్మకునీరేతినట్లు వ్యవ హరిస్తుంది. దీంతో బాహటంగా వడ్డీ వ్యాపారం మూడు లక్షలు ఆరుకోట్లుగా వర్ధిల్లుతుంది. వడ్డీ వ్యాపారుల అత్యాశను కేటుగాళ్ళు సొమ్ము చేసుకొంటున్నారు. వ్యాపారానికి పెట్టుబడి లేకున్నా వడ్డీ వ్యాపారుల భారీ మొత్తంలో అప్పులు తీసుకొని హంగు ఆర్భాటలతో పెద్ద ఎత్తున వ్యాపారాలు ప్రారంభించి భారీ లాభాలు వస్తున్నట్లు నమ్మించి అప్పులు ఇచ్చిన వారికి క్రమం తప్పకుండ వడ్డీలు చెల్లించి వారి నమ్మకాన్ని చూరగొని ఆ తరువాత ఒకరికి తెలియకుండ మరొకరి వద్దనుంచి రూ. కోట్లలో అప్పులు తీసుకోవడం అలవాటు చేసుకొన్నారు. తీరా వడ్డీలు, అసలు చెల్లించకుండ మోసం చేసి ఫరారౌతున్నారు. తాజాగా ఇక్కడ ఐరన్ హార్డ్వేర్ దుకాణం పెట్టిన వ్యక్తి వడ్డీ వ్యాపారుల నుంచి రూ. ఏడుకోట్లు తీసుకొని దుకాణం మూసేసి మాయమవ్వగా సబ్బుల వ్యాపారం చేసే సబ్బులోడు రూ.4కోట్లతో ఫరార య్యడు. ఏటా కోట్లాది రూపాయలకు సంబంధించి ఆర్థిక నేరాలు జరుగుతున్న అధికార యంత్రాంగం పట్టించుకోక పోవడం విమర్శలకు దారి తీస్తుంది.



## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఉండాలి

### సైబర్ నేరాలు, మోసాలపై గ్రామీణ ప్రాంత ప్రజలు అవగాహనను పెంచుకోవాలి

**కుభీర్, జూలై 31 (ప్రభాత సమాచారం)**

ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండడం ఎంతో ముఖ్యమని ఎంపీడీవో సాగర్ రెడ్డి సూచించారు. నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని మారుమూల గ్రామమైన ధార్ కుభీర్‌లో గురువారం గ్రామస్తులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మనం కష్టపడి సంపాదించిన వాటికి విలువ, గుర్తింపు ఆర్థిక అక్షరాస్యతతోనే సాధ్యమని పేర్కొన్నారు. భవిష్యత్ ప్రణాళికలను అది కీలక పాత్ర పోషించాను ఉందని తెలిపారు. నానాటికి పెరిగిపోతున్న సైబర్ నేరాలు, మోసాలపై గ్రామీణ ప్రాంత ప్రజలు అవగా హనను పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అన్ని రకాల పథకాలు, రుణాలు భీమా సదుపాయాలపై వివరించారు. యువత, మహిళలు, రైతులు తక్కువ వడ్డీతో అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ దిశగా గ్రామంలోని ప్రతి ఒక్కరు అవగాహన పెంచు కోవాల్సిన అవసరం ఉందని అన్నారు. బ్యాంకుల ద్వారా లభించే జన సురక్ష, పీఎం విశ్వకర్మ యోజన, ముద్ర, పీఎం ఈజీపి, పీఎం జీవనజ్యోతి, అటల్ పెన్షన్ యోజన లాంటి రుణాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జీవన విధానంలో పొదుపు అనేది ఎంతో ముఖ్యమైందని పొదుపును అలవాటు చేసుకోవాలని అన్నారు. పొదుపు ఆవశ్యకతను వివరించారు. గ్రామస్తులందరూ ఐక్యమత్యంగా ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలుపుకోవాలని కోరారు.

# ఆదిలాబాద్ జిల్లాలో 30 పోలీస్ యాక్ట్



- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- ముందస్తు అనుమతులు లేకుండా ప్రజా బహిరంగ కార్యక్రమాలు, సభలు, ర్యాలీలు నిషేధం.
- నేటి నుంచి 31 వరకు నిబంధనలు వర్తిస్తాయి..
- నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవు
- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పీ

**ఆదిలాబాద్, జూలై 31 (ప్రభాత సమాచారం)**

శాంతి భద్రతల పరిరక్షణ దృశ్య, జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా, జిల్లాలో ఉన్న ప్రశాంత వాతావరణ భంగం కాకుండా, సవ్యం గా కొనసాగించడానికి ఆగస్టు ఒకటి నుండి 31 వ తారీకు వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుం దని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. ఈ మేరకు గురువారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేస్తూ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ - 1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆ పై స్థాయి అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమి గుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించరాదని మరియు సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, కత్తులు, కర్రలు, దుడ్డ కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, దురుద్దేశంతో నేరాలను ఉసిగొలిపేటువంటి ఆయుధాలు కలిగి ఉండరాదని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది దారి తీసే ప్రజా సమావేశాలు, జన సమూహం లాంటివి పూర్తిగా నిషేధించబడ్డాయని తెలిపారు.

అధిక శబ్దం వచ్చే స్పీకర్లు, డీజేలు వంటివి వాటికి అనుమతులు లేవని తెలిపారు. ప్రచార రథాలు, మైకులు, తదితర అధిక శబ్దం పరికరాలు నిషేధించబడ్డాయని సూచించారు. చట్ట ప్రకారం జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధ నలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులను పొందాలని సూచించారు. నిబంధనలను అతిక్రమించి ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ సురేందర్ రావ్, డీఎస్పీ జీవన్ రెడ్డి, సీఐలు సునీల్ కుమార్, కరుణాకర్ రావు, ఫణి దర్, బ్యాంక్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏరియాలో 62% బొగ్గు ఉత్పత్తి

**మందమర్రి, జూలై 31 (ప్రభాత సమాచారం)**




ఏరియాలోని భూగర్భ, ఉపరి తల గనుల్లో జులై మాసానికి గాను నిర్దే శించిన లక్ష్యంలో 62 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఏరియా సిం గరేణి జనరల్ మేనేజర్ జి. దేవేందర్ తెలిపారు. జియం కార్యా లయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గురు వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడా రు. కేకే 5 గనిలో 100% బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని, బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన కార్మికులను, సూపర్ వైజర్లను అధికారులను ఆయన అభినందించారు. భూగర్భ గనుల్లో ఉద్యోగుల గైర్హాజరు మూలంగా బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలుగు తుందని అన్నారు. కార్మికుల హాజరు శాతం మెరుగు పరిచేందుకు అన్ని యూనియన్ నాయకులతో కలిసి చర్చించనున్నట్లు తెలి పారు. ఉద్యోగులు, అధికారులు, యూనియన్ నాయకుల సహాయ సహకారాలతో భూగర్భ గనుల్లో 100% ఉత్పత్తి సా ధించడానికి కృషి చేస్తున్నామన్నారు. ఉద్యోగుల గైర్హాజరు శాతాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

## అడవి పంది దాడిలో మహిళ మృతి

**ఆసిఫాబాద్, జూలై 31 (ప్రభాత సమాచారం)**

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని చింతలమానేపల్లి మం డల పరిధిలో విషాదం నెలకొంది. అడవి పంది దాడిలో ఓ 55 ఏండ్ల మహిళా కూలీ మృతి చెందింది. వివరాల్లోకి వెళ్తే.. చింతలమానేపల్లి మండల పరిధిలోని బాలాజీ అను కోడ గ్రామానికి చెందిన దుబ్బుల లక్ష్మీ(55) శనివారం సాయంత్రం పొలం పనులు ముగించుకుని ఇంటికి పయనమైంది. మార్గమధ్యలో చెట్ల పొదల్లో ఉన్న ఓ అడవి పంది.. లక్ష్మీపై ఆకస్మాత్తుగా దాడి చేసింది. దీంతో ఆమె తీవ్ర గాయాలపాలైంది. గ్రామస్తులందరూ కలిసి ఆమెను కాగజ్‌నగర్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం ఆమెను మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ తరలించారు. కరీంనగర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్పటికీ ఆమె ఆరోగ్యం మరింత విషమించింది. దీంతో ఆమె బుధవారం సాయంత్రం ప్రాణాలు కోల్పోయింది. కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. అడవి పంది దాడిలో దుబ్బుల లక్ష్మీ చనిపోవడంతో.. ఆమెకు నష్టపరిహారం చెల్లించాలని అటవీశాఖ అధికారు లను కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.

## చిరంజీవి పుట్టిన రోజున
# పవన్ ఫ్యాన్స్‌కు పూనకాలే



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన భారీ బడ్జెట్ చిత్రం 'హరిహర వీరమల్లు'. జూలై 24న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అయిన ఈ చిత్రానికి మిశ్రమ స్పందన లభించింది. ఈ మూవీపై భారీ అంచనాలు ఉన్నప్పటికీ విమర్శకుల, ప్రేక్షకుల నుంచి భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. దీంతో కలెక్షన్లపై భారం పడింది. మొదటి రోజు, ప్రీమియర్ షోలతో కలిపి మంచి ఓపెనింగ్స్ వచ్చాయి. ప్రీమియర్ షోలకు తెలుగు వెర్షన్‌లో రూ.12.75 కోట్లు వచ్చినట్లు సమాచారం. అదే సమయంలో డే 1 రోజున అన్ని భాషల్లో రూ.34.75 కోట్లు వచ్చాయి. ఇలా మొదటి 5 రోజుల్లో సుమారు రూ.75 కోట్లు (ఇండియా నెట్ కలెక్షన్స్) వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఫస్ట్ డే తర్వాత ఈ మూవీ కలెక్షన్లు తగ్గుముఖం పట్టాయి. మొదటి షో నుంచి మిక్స్డ్ టాక్ రావడంతో కలెక్షన్లపై భారం పడింది. ముఖ్యంగా ఈ మూవీలో పవన్ యాక్టింగ్, యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకుల్ని, అభిమానుల్ని ఆకట్టుకున్నాయి. పవన్ స్క్రీన్ ప్రెజెన్స్ సినిమాకు మరింత బలంగా నిలిచింది. అదే సమయంలో ఎంఎం కీరవాణి బ్యాక్‌గ్రౌండ్ అద్భుతంగా ఉంది. అదే సినిమాకు హైలైట్‌గా నిలిచింది. ఇక హీరోయిన్ నిధి అగర్వాల్ తన పాత్రకు న్యాయం చేసి ప్రశంసలు అందుకుంది. ఇందులో కొన్ని యాక్షన్ ఎపిసోడ్స్, ప్రీ ఇంటర్వెల్ సీక్వెన్స్ కు అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. అయితే సినిమాలోని విజువల్ ఎఫెక్ట్స్ మాత్రం సినిమాకు అత్యంత మైనస్‌గా నిలిచాయి. మరీ ముఖ్యంగా సెకండ్ హాఫ్‌లో గ్రాఫిక్స్ క్వాలిటీ దిగజారిపోయింది. దీంతో ఈ మూవీపై ట్రోల్స్, విమర్శలు వచ్చాయి. సినిమాలోని గుర్రపు స్వారీ సన్నివేశాలు, సీజీఐ యానిమల్స్ పై ఘోరంగా ట్రోల్స్ చేశారు. కథనం కూడా స్థిరంగా లేదని.. అస్తవ్యస్తమైన స్క్రీన్ ప్లే సినిమా మైనస్ అయిందంటూ పలువురు అభిప్రాయపడ్డారు.

## 'వార్ 2' నుంచి రొమాంటిక్ సాంగ్..



బాలీవుడ్‌లో అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతోన్న 'వార్ 2'. ఈ సినిమాలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్.. నువ్వా నేనా అన్నట్లుగా తలపడనున్నారు. YRF స్పై యూనివర్స్‌లో.. యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మించిన చిత్రాలలో అత్యంత ఖరీదైన సినిమాగా ఇది నిలుస్తుందని పలువురు భావిస్తున్నారు. దాదాపు రూ.400 కోట్లకు పైగా బడ్జెట్‌తో ఈ చిత్రం రూపొందుతోందని సమాచారం. ఇందులో బాలీవుడ్ అందాల ముద్దుగుమ్మ కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇక అన్ని పనులు పూర్తి చేసుకుని ఈ సినిమా ఆగస్టు 14న హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ మరో అదిరిపోయే అప్డేట్ అందించారు. తాజాగా ఈ మూవీ నుంచి మరో సాంగ్ ను రిలీజ్ చేశారు. War 2 సినిమా నుంచి "ఊపిరి ఊయలగా" (Oopiri Ooyalaga) అనే రొమాంటిక్ సాంగ్ తాజాగా విడుదలైంది. ఈ సాంగ్ సినిమాపై మరింత అంచనాలను పెంచింది. "ఊపిరి ఊయలగా" సాంగ్‌లో హృతిక్ రోషన్, అందాల తార కియారా అద్వానీ నటించారు. ఈ పాటలో వారిద్దరి మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా పండింది. పాటలోని లోకేషన్స్ చాలా అందంగా, ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ పాటకు చంద్రబోస్ మనసుకు హత్తుకునే సాహిత్యం అందించగా.. శ్రావ్యమైన గాత్రాలతో శశ్వంత్ సింగ్, నిఖితా గాంధీ ఆలపించారు.

## ప్రియాంకను చూస్తే మతిపోతుంది



బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత ప్రియాంక టీవీ షోలు, ఈవెంట్లలో సందడి చేస్తూ ఉంది. తాజాగా బ్లాక్ శారీలో ఈ బ్యూటీ ఫోజులు నెట్టింట వైరల్ అవుతున్నాయి.బిగ్ బాస్ సీజన్ 5 లో కంటెంట్స్ గా ఫుల్ పాపులారిటీ సొంతం చేసుకుంది ప్రియాంక సింగ్. బిగ్ బాస్ మానస్ తో ఫ్లిర్టింగ్ చేస్తూ అప్పట్లో సోషల్ మీడియాలో ఫుల్ వైరలైంది బ్యూటీ. కానీ మానస్ మాత్రం పెద్దగా పట్టించుకోలేదు. బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత ప్రియాంక టీవీ షోలు, ఈవెంట్లలో సందడి చేస్తూ ఉంది. అప్పుడప్పుడు సోషల్ మీడియాలో గ్లామరస్ ఫొటో షూట్లతో కుర్రాళ్లను పిచ్చెక్కిస్తుంటుంది. జబర్దస్త్ లో కమెడియన్ సాయి గా పరిచయమైన ప్రియాంక.. ఆ తర్వాత జెండర్ మార్చుకొని ప్రియంకగా కొత్త జీవితాన్ని మొదలు పెట్టింది. చీరలో ప్రియాంక వయ్యారాలు ఒలకబోస్తూ ఫొటోలకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. ఈ ఫొటోలు చూసిన వారంతా ప్రియాంక అందాలపై లైకులు వర్షం కురిపిస్తున్నారు.

# భాగ్యశ్రీ బ్యాగ్ సర్దాల్సిందే!



హీరోయిన్లకు సినిమాలు వచ్చేదే తక్కువ. సెలక్టివ్ గా సినిమాలు చేస్తే తప్ప ఇండస్ట్రీలో తట్టుకుని నిలబడటం చాలా కష్టం. పాత్రకు తక్కువ, గ్లామర్ కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తే మాత్రం తట్టాబుట్టా సర్ధాల్సిందే. ప్రస్తుతం యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే పరిస్థితి అలాగే ఉంది. పూణేకు చెందిన ఈ బ్యూటీ మాస్ మహారాజ్ రవితేజ సరసన మిస్టర్ బచ్చన్ సినిమాలో నటించింది. దర్శకుడు హరీష్ శంకర్ ఆమె లుక్స్, నటనతో ఈ చిత్రానికి ఎంపిక చేశారు. ఈ చిత్రం బాక్స్ ఆఫీస్ వద్ద ఆశించిన విజయం సాధించలేకపోయినా, ఆమె గ్లామర్, పాత్రలో ఉన్న కాస్త నటనకు ప్రశంసలు దక్కాయి. చూడటానికి చాలా గ్లామర్ గా ఉండటంతో అవకాశాలు వెంటవెంటనే వచ్చాయి. విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం కింగ్ డమ్. ఈ సినిమాపై ఆమె చాలా ఆశలు పెట్టుకుంది. అయితే సినిమాకు మిక్సడ్ టాక్ రావడం, అమ్మడు పాత్రకు పెద్ద ఇంపార్టెన్స్ లేదు. కేవలం గ్లామర్ కోసమే తీసుకున్నట్టు అనిపించింది. రెండు సినిమాల్లో అనుకున్నంతగా గుర్తింపు రాకపోవడంతో ఇప్పుడు భాగ్యశ్రీ హీరో రామ్ సినిమా ఆంధ్రాకింగ్ తాలూకా పైనే ఆశలు పెట్టుకుంది. ఈ మూవీతో ఎలాగైనా హిట్ కొడితే అమ్మడుకు మంచి బ్రేక్ వస్తుంది. లేదంటే మాత్రం టాలీవుడ్ నుంచి తట్టా బుట్టా సర్దుకోవాల్సిందేననే మాటలు వినిపిస్తున్నాయి. అసలే తెలుగు సినిమాల్లో సెంటిమెంట్ ఎక్కువ. హిట్ ఇచ్చిన హీరోయిన్ కే అవకాశాలు వస్తాయి. హిట్ లేకపోతే ఎంత నటన, గ్లామర్ ఉన్న అస్సలు పట్టించుకోరు. మరి భాగ్యశ్రీని ఆంధ్రాకింగ్ ఆదుకుంటుందా లేదా అన్నది చూడాలి.



## నూతన రేషన్ కార్డులతో
# పేద ప్రజలకు ఆహార భద్రత

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**తానూర్, జూలై 31 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం అందజేస్తున్న నూతన రేషన్ రేషన్ కార్డుల వల్ల పేద ప్రజలందరికీ ఆహార భద్రత కలుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం తానూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ తో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల పంపిణీతో ప్రజలకు మేలు కలుగుతుందని తెలిపారు. తానూర్ మండలానికి గాను 1853 నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా, 2575 రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు అదనంగా చేర్చడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు. ప్రజలు ఎప్పుడైనా నూతన రేషన్ కార్డుల కొరకు గానీ, కుటుంబ సభ్యుల పేర్లు చేర్చుటకు గాను దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. రేషన్ కార్డులు పొందిన వారు క్రమం తప్పకుండా తమ కోటా బియ్యాన్ని పొందాలన్నారు. ప్రభుత్వం నాణ్యమైన బియ్యాన్ని అందిస్తుందని, ప్రజలు వాటిని వినియోగించుకోవాలని తెలిపారు. ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల పంపిణీ సంతోషకరమైన విషయం అని అన్నారు. పేదలకు ప్రతి నెలా బియ్యం అందిస్తున్నందుకు గాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన రేషన్ కార్డుల పంపిణీతో ప్రజలకు ఇబ్బందులు తీరుతాయని అన్నారు. నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ మహేందర్, ఇతర అధికారులు, రేషన్ కార్డుల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



## అర్హులకు రేషన్ కార్డులు
# అందించేందుకు కృషి చేస్తా

### ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**ముథోల్, జూలై 31 (ప్రభాత సమాచారం)**
అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. గురువారం రైతు వేదికలో మండల కేంద్రానికి మంజురైన 584 రేషన్ కార్డులను లబ్ధి దారులకు ఎమ్మెల్యే పవర్ రామారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కిలో బియ్యానికి 40 రూపాయలను చెల్లిస్తుందన్నారు. గత ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజల రేషన్ కార్డులు అందించలేదని, నియోజకవర్గంలో సుమారు 17వేల మంది లబ్ధిదారులకు నూతనంగా రేషన్ కార్డులు మంజూరు కావడం సంతోషం కలుగుతుందన్నారు. రేషన్ కార్డు మంజూరు నిరంతర ప్రక్రియ అని అర్హులైన వారు రేషన్ కార్డు కోసం దరఖాస్తు సమర్పించుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ పవనచంద్ర, ఎంపీడీవో దేవేందర్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ అభిమన్యు,బీజేపీ మండల అధ్యక్షుడు సాయినాథ్ పటేల్,మాజీ సర్పంచ్ సతీశ్వర్ రావు,మాజీ ఎంపీపీ సునీత విశ్వనాథ్ పటేల్,సంజీవరావు దేశముఖ్,కే. ప్రతాప్ రావు,రమేష్, బీజేపీ నాయకులు సాయినాథ్, రమేష్,శివాజీ పటేల్,తదితరులు పాల్గొన్నారు.

## 30 పోలీసు యాక్టు అమలు

**ఆసిఫాబాద్, జూలై 31 (ప్రభాత సమాచారం)**
శాంతిభద్రతల దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా ప్రశాంతా వాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించడానికి ఆగస్టు 1 నుంచి 31 వరకు జిల్లా అంతటా 30 పోలీసు యాక్టు అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ 30 పోలీసు యాక్టు అమలులో ఉన్నందున ముందస్తు అనుమతులు లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నా, బహిరంగ సభలు తదితర ప్రజలు గుమికూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయకూడదని చెప్పారు. నిషేధిత ఆయుధాలు, దురుద్దేశంతో నేరాలకు ఉసి గొలిపే ఎటువంటి ఆయుధాలు కలిగి ఉండొద్దని తెలిపారు. ప్రజా జనజీవనానికి ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారి తీసే ఇబ్బందకర ప్రజా సమావేశాలు,జన సమూహం, లౌడ్ స్పీకర్లు, డీజేలు వంటివి నిషేధమని తెలిపారు.

# అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు




### రేషన్ బియ్యాన్ని అమ్మితే చర్యలు - ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**గుడిహత్నూర్, జూలై 31 (ప్రభాత సమాచారం)**
గుడిహత్నూర్, బజార్‌హత్నూర్ మండలం లోని రైతువేదికలో గురువారం ఏర్పాటు చేసిన ఆహార భద్రత కార్డులపంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, బోథ్ నియోజకవర్గ శాసన సభ్యులు అనిల్ జాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని లబ్ధిదారులకు రేషన్ కార్డుల పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్ మాట్లాడుతూ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అన్నారు. ఎవరైనా రేషన్ బియ్యాన్ని అమ్మితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని , ప్రభుత్వం నిరుపేద ప్రజలకు ఇస్తున్న సన్న బియ్యాన్ని సద్వినియోగ చేసుకోవాలనీ తెలిపారు. అలాగే కూరగాయలు విరివిగా పండించాలని, ఇంటి ఆవరణలో పలు కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు తదితర ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులు ఆడిషన్స్, కొత్త కార్డులు గుడిహత్నూర్ 158, బజార్ హత్నూర్ 160 మంది లబ్ధిదారులకు కలెక్టర్, ఎంఎల్ఏ, అదనపు కలెక్టర్, ప్రజాప్రతినిధులు రేషన్ కార్డుల పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో స్రవంతి, కవిత ఎంపిడిఓ,, రెవెన్యూ , పౌరసరఫరాల శాఖ అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో
# ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్

**మంచిర్యాల, జూలై 31 (ప్రభాత సమాచారం)**
2025-26 విద్యా సంవత్సరానికి గాను హైదరాబాద్ పబ్లిక్ స్కూల్-బేగంపేట, రామాంతపూర్ లలో ఆంగ్ల మాధ్యమంలో ఒకటవ తరగతిలో ప్రవేశం కొరకు నిరుపేద గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. 2 గోండు / నాయక్పోడ్, 1 కొలాం (పి.టి.జి.), 1 కోయ, 1 సుగాలీ / లంబాడా, 1 ఇతర గిరిజన సీట్లలో 3 బాలురు, 3 బాలికలను లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు జూన్ 1, 2018 నుండి మే 31, 2019 మధ్య జన్మించి ఉండాలని, జనన ధృవీకరణ పత్రం తప్పనిసరిగా మున్సిపల్ - కార్పొరేషన్ / మున్సిపల్ బోర్డ్ / తహశీల్దార్ ద్వారా జారీ చేయబడి ఉండాలని తెలిపారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల లోపు ఉండాలని, ఆదాయ ధృవీకరణ పత్రం మీ-సేవ ద్వారా పొంది ఉండాలని తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తుతో పాటు కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలు, పాస్పోర్ట్ సైజ్ ఫొటోలతో 2 సెట్స్ గెజిటెడ్ అధికారి సంతకంతో ఆగస్టు 8వ తేదీ సాయంత్రం 5 గం?ల లోగా జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలని, లాటరీ పద్ధతిన అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని, ఎంపిక అయిన విద్యార్థులకు పబ్లిక్ స్కూల్ వసతిగృహంలో ప్రవేశం కల్పించబడదని, సమీపంలోని గిరిజన సంక్షేమ వసతి గృహంలో వసతి సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలి

**తాండూర్, జూలై 31 (ప్రభాత సమాచారం)**
సీజనల్ వ్యాధులు ప్రభలకుండా గ్రామాలలో ముందస్తుగా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి సుధాకర్ నాయక్ ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నిగురువారం సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సమర్థవంతమైన పర్యవేక్షణ, నియమిత వైద్య సేవలు, ప్రభల జ్వరాల నివారణకు నిబద్ధతతో బాధ్యతలను నిర్వర్తించాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అవగాహన పెంచేందుకు క్యాంపులు నిర్వహించాలని, సీజనల్ వ్యాధుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అనంతరం రోగులకు సంబంధించిన రిజిస్టర్స్, ల్యాబ్, వార్డులు, మెడిసిన్ స్టాక్, శానిటేషన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ఝాన్సీరాణి , సీహెచ్ వోలు జయమేరి, మోటేశ్వర్లు, సూపర్ వైజర్లు రమాదేవి, తార, ల్యాబ్ టెక్నిషన్ హాకీమ్, సిబ్బంది దౌలత్, నర్సింగ్ ఆఫీసర్ జయలక్ష్మి ఉన్నారు.

### మాదారంలో వైద్య శిబిరం..

మండలంలోని మాదారం టౌన్ షిప్ లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 32 మందికి ఆరోగ్య పరీక్షలు చేశారు. 22 మందికి బీపీ, 19 మందికి మలేరియా, 10 మందికి షుగర్ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ ఎం పద్మ, గ్రామ కార్యదర్శి సౌందర్య, ఆశ కార్యకర్త మల్లేశ్వరి పాల్గొన్నారు.

